దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం

● ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో గురువారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, భారత యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నన్నేబోయిన సుధాకర్, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, రావులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట్ల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, మాజీ సర్పంచ్ వయ్య భాస్కర్, దాసరి శ్రీను, అనోక్, దాయం ఝాన్సీరాజిరెడ్డి, పచ్చిపాల వెంకన్న, దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూ తం లింగయ్యయాదవ్, ఎన్ఎస్‌యూఐ కోఆర్డినేటర్ కొండ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వేగుచుక్క కొమురయ్య

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమురయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, శేఖర్, గోవిందు, సైదమ్మ, రజిత, రవి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..

దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి కార్యక్రమాన్ని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి మధు, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, అరుణోదయ జిల్లా నాయకులు ఎర్ర ఉమేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు

సీపీఐ కార్యాలయంలో..

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీపీఎం సీనియర్ జిల్లా నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, సైదులు, కామేష్, పల్సరాజు, శీను పాల్గొన్నారు.

సూర్యాపేట పూర్వమిత్రమండలి ఆధ్వర్యంలో..

దొడ్డి కొమురయ్య వర్ధంతిని సూర్యాపేట పూర్వ మిత్ర మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు నల్లకుంట్ల అయోధ్య, బయ్యా మల్లికార్జున్, ఉపాధ్యక్షులు నల్లపాటి అప్పారావు, సాంస్కృతిక కార్యదర్శి మాదం శెట్టి వీరయ్య, సహాయ కార్యదర్శులు తన్నీరు యాదగిరి, వెంకన్న, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజలందరూ ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, శ్రీనివాస్, భిక్షం, నర్సయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. గురువారం అర్వపల్లిలో ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, మండడి శ్రీధర్, బొల్క పవన్, దాసరి నాగరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని జీఎంపీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, బుక్కరాజు తిరుపతి, కదారు లింగయ్య, పానుగంటి శ్రీను, నలుగూరి రమేష్, పత్తెపురం యాదగిరి, సీహెచ్.శ్రీనివాస్, కందుకూరి ప్రవీణ్, సోమయ్య, భిక్షం పాల్గొన్నారు.

కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కొమురయ్య వర్ధంతిలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తొట్ల లింగయ్య, బొజ్జ విజయ్, సామ సురేందర్‌రెడ్డి, బాణాల విజయ్‌రెడ్డి, గునగంటి లింగయ్య, గజ్జెల కృష్ణారెడ్డి, లింగయ్య, మున్నా మహేష్, ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు జలగం సుమంత్, బట్టిపెల్లి మహేష్, లింగయ్య, మల్లయ్య, భరత్ పాల్గొన్నారు.



భానుపురి (సూర్యాపేట) : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాడుతాం

తుంగతుర్తి : ప్రజా సమస్యలపై దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమా అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలపై అణిచివేత అక్రమాలు ఎక్కువయ్యాయని, మోదీ ప్రభుత్వంలో మతోన్మాద రాజకీయాలు చలామణి అవుతూ లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేస్తున్నాయన్నారు. సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, నాయకులు లక్ష్మన్న, అంజన్న, బాణాల వెంకటరెడ్డి, కోడలి నరసన్న, సయ్యద్ పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో కొమురయ్య 78వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ నాయకులు బయ్యం లింగయ్య, ఏషబోయిన లింగయ్య, నాతి ఉప్పలయ్య, కాత కొమరయ్య, సైదులు, సంజీవ్, సాగర్, జానీ, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి సభలో పాల్గొని మాట్లాడుతున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు రమ



పెన్‌పహాడ్: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నెమ్మాది వెంకటేశ్వర్లు



తుంగతుర్తి : దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూర్(ఎస్) : నివాళులర్పిస్తున్న నాయకులు



నాగారం : కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భానుపురి (సూర్యాపేట) : నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

క్లుప్తంగా

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

చివ్వెంల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి కె.జగదీశ్వర్‌రెడ్డి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రికార్డులు పరిశీలించి మండల వైద్యాధికారి భవానీని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట సీహెచ్‌ఓ యాదగిరి, సూపర్‌వైజర్లు శిరోమణి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు తదితరులు ఉన్నారు.

కళావేదిక జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా సంతోష

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ కళావేదిక సూర్యాపేట జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా ఆత్మకూర్ (ఎస్) మండలంలోని నశీంపేట గ్రామానికి చెందిన ములకలపల్లి సంతోషని రాష్ట్ర అధ్యక్షుడు నకరేకంటి కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్‌కుమార్ గురువారం ప్రకటించారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

మద్దిరాల : వరినారుకు కలుపు మందు చల్లిన నిందితులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు వల్లపు లింగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తన సొంత భూమితో పాటు కౌలు తీసుకున్న 10ఎకరాలలో వరినారును పోసుకున్నానని, నారు నాటే దశలో పక్క రైతులు నారుకు కలుపు మందు పిచికారీ చేయడంతో ఎండిపోయిందని రైతు వాపోయాడు. నారుపై కలుపు మందు చల్లిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ బాసర ప్రవేశ ఫలితాల్లో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మి గురువారం తెలిపారు. ఎంపికైన వారిలో మేకల మహేశ్వరి, చెన్నబోయిన పల్లవి, జాటోతు అనూష, గంట ఆనంద్ ఉన్నారు.

ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన యశ్వంత్

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన వక్కాన్ యశ్వంత్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం దామర శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా యశ్వంత్‌ను పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నూతనకల్ : విదేశాల్లో భారతదేశ గొప్పతనాన్ని, సంస్కృతిని చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని నాగార్జున ప్రాథమిక పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాఠశాలలో నిర్వహించిన వివేకానంద వర్ధంతిలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట): ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో అనుమానాస్పదంగా విద్యార్థి శ్యామ్‌కుమార్ చెందడంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి కోరారు. గురువారం కేవీపీఎస్ నాయకులు ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. సందర్భంగా కోట గోపి మాట్లాడుతూ.. హాస్టల్ ఆవరణలో పిచ్చి మొక్కలు విపరీతంగా ఉన్నాయన్నారు. సంక్షేమ హాస్టళ్లపై సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు యాతాకుల ప్రవీణ్, ములకలపల్లి రవీందర్, మహేష్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన సోషల్ మీడియా ఇన్‌చార్జి



కేసీఆర్‌తో నాని

తిరుమలగిరి (తుంగతుర్తి): బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను గురువారం ఎర్రబెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి కె. నాని కలిశారు.

పాల సంఘం చైర్మన్‌ను సన్మానించిన మంత్రి



చైర్మన్ బిక్కి శ్రీనును సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బిక్కి శ్రీను పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికవ్వడంతో గురువారం నాగారంబంగ్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్, కదారి సోమయ్య, కొమ్ము యాకస్వామి, ఉపేందర్, కొల్లోజు ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేక అధికారులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డీఏఓ శ్రీధర్‌రెడ్డి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి అధికారులు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు నర్సింహరాజు, నవీన్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ అధికారిగా రాములు

పెన్‌పహాడ్ : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాములు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) అధికారిగా నాగేశ్వరశర్మ

ఆత్మకూర్(ఎస్) : మండల ప్రత్యేకాధికారిగా కె.నాగేశ్వరశర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ హాసీం ఆయనను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, ప్రసాద్, వెంకటేశ్వర్‌రావు, అనీఫ్ ఉన్నారు.

నూతనకల్ అధికారిగా సుధాకర్‌రెడ్డి

నూతనకల్ : మండల ప్రత్యేక అధికారిగా భూగర్భజల శాఖ అధికారి టి.సుధాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మండల అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, కార్యదర్శులు పాల్గొన్నారు.

మద్దిరాల అధికారిగా నాగయ్య

మద్దిరాల : మండల ప్రత్యేక అధికారిగా హార్టికల్చర్ జిల్లా అధికారి నాగయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను పలువురు సన్మానించారు.

నాగారం మండల అధికారిగా అశోక్

నాగారం : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధార శ్రీనివాస్, సూపరింటెండెంట్ ముత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వెంల అధికారిగా జగదీశ్వర్‌రెడ్డి

చివ్వెంల : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె.జగదీశ్వర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్.సంతోష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, మల్లేష్, దిలీప్, వీరాసింగ్, వెంకటప్రసాద్, జయంతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

● ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీలో అన్ని మౌలిక వసతులు కల్పించి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య కాలనీలో గురువారం టీయూఎఫ్ఐడీసీ రూ.కోటి నిధులతో సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుందరయ్య కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడిచినా సరియైన రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. కోటి రూపాయలు కాకుండా మౌలిక వసతులకు అదనంగా నిధులు కేటాయిస్తానన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు, పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎస్ఈ సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత, పత్తెపురం సరిత, బత్తుల శ్రీను, జితేందర్, ప్రియలతా రాముగౌడ్, సుంకరి జనార్దన్, రాపాక సోమేష్, తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

అర్వపల్లి : నీటివసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని ప్రాంతీయ ఉద్యాన అధికారిణి వి.స్రవంతి అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురంలో దేవులపల్లి వీరారెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను ఆయిల్‌పామ్ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తుంగతుర్తి డివిజన్‌లో ఈ ఏడాది మార్చి వరకు 1,560ఎకరాలలో ఆయిల్‌పామ్ తోటలు సాగవుతున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ అధికారి పి.అశోక్, క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, రైతులు దేవులపల్లి ఉమాకర్‌రెడ్డి, బీరవోలు సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం అదృష్టం : ఎమ్మెల్యే

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికి రాదన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, వైస్‌ఎంపీపీ సుజాత, జెడ్పీటీసీ దూపటి అంజలీరవీందర్, ఎంపీటీసీలు, తహసీల్దార్ సుధ, ఎంపీడీఓ లాజర్, మారయ్య, ఏఈ రవీందర్, ఏపీఓ లక్ష్మి, ఏపీఎం పాల్గొన్నారు.

మద్దిరాల : మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్రవెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధుల వీడ్కోలు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని అధికారులు సన్మానించి షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, పీఆర్ ఏఈ అశోక్‌కుమార్, ఏపీఓ ఉపేందర్, ఏపీఎం మల్లేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ప్రజాప్రతినిధుల సన్మానంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి



తిరుమలగిరిలో పాఠశాలల బంద్‌లో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : నీట్ పరీక్ష రాసిన 24లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని, పేపర్ లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలో ఐక్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నీట్ విద్యార్థులకు న్యాయం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జక్కుల సుధాకర్, మండడి శ్రీధర్, పవన్, అఖిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్‌మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు అన్నారు. గురువారం విద్యార్థి, యువజన సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు బంద్‌లో భాగంగా తుంగతుర్తిలో పాఠశాలలు బంద్ నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. నీట్ పరీక్ష పేపరు లీకేజీ విషయంలో కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం చాలా దారుణమన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎన్‌టీఏ సంస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల వైస్‌ప్రెసిడెంట్ ఎండీ అబ్దుల్, నాయకులు ఎస్‌కె మస్తాన్, రంజిత్, అశోక్, ప్రసాద్, షేక్ భాషా, సైదులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి పాఠశాలలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

నూతనకల్ : నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేయించారు. అనంతరం ఎంఈఓ రాములునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు ఉప్పుల మురళి, మణికుమార్, మరికంటి అశోక్, గుండాల ప్రశాంత్, సందీప్, ముత్యం మహేష్, సంతోష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.